(మ్యాజెర్ఫీ కథల పోటీలో రూ. 150 బహుమతి పొందిన కథ)

పెళ్ళిపందిరి హడావిడిగా వుంది. మరొక గంటలో జరుగబోయే పెళ్ళికి ఫోటోలు ఎక్కన్నించి తీస్తే అందంగా వస్తాయా అనుకుంటూ చేతిలోని కెమెరాతో ఆ మూల నుంచీ, ఈ మూల నుంచీ పెళ్ళి వేదికవైపు యాంగిల్స్ వెతుక్కుంటున్నాను నేను.




ఇంతలో ఎవరో భుజం తడితే వెనక్కు తిరిగి చూశాను. "పక్క డేరాలో భోజనాలు చేస్తున్నారు. అక్కడేమన్నా ఫోటోలవసరమేమో అటు వెళ్ళండి" అన్నాడు ఒక ఇరవై రెండేళ్ళ కుర్రాడు. బహుశా పెళ్ళికొడుకు బావమరిదను కుంటాను అతను.

భోజనాల మాట వింటూనే గుర్తుకొచ్చింది నేను కూడా భోజనం చెయ్యాలని. పెళ్ళంతా అయ్యేదాకా ఆగితే అర్ధరాత్రి దాటిపోతుంది. "అలాగే బాబూ" అంటూ ఆ ప్రక్కనే కూర్చున్న మా ఆవిడ దగ్గరకెళ్ళి కెమెరా కిట్టు ఆవిడ చేతిలో పెట్టి ప్రక్క డేరాలోకి వెళ్ళి వరుసలో కూర్చున్నాను భోజనానికి. ఆ కుర్రాడు ఇది గమనించి గబగబా నా దగ్గరకు వచ్చి "అదేమిటి, మిక్కూడా భోజనాలని చెప్పారా వాళ్ళు?" అనడిగాడు.

అతడలా ఎందుకడిగాడో నా కర్థం కాలేదు. మౌనంగా వుండిపోయాను. అతడే వచ్చి విస్తరవేసి వడ్డన ప్రారంభించాడు. ఇటువంటివి చెప్పాలంటే నాకు నిజంగా చాలా కష్టమనిపిస్తుంది. కానీ అతడు చేస్తోంది చూస్తుంటే చాలా బాధనిపించింది. ఇంకొంచెం వడ్డిస్తే తను వంటకాలన్నీ అయిపోతాయేమో అన్నట్టు వుంది ఆ వడ్డన. ఆచితూచి వేస్తున్నాడు అన్నీ. మధ్యలో ఏదైనా కావాలని అడిగితే అతడికి వినపడడం లేదు. వేరే ఎవరినైనా అడిగితే మాత్రం ఆలస్యమైతే వాళ్ళకు ఎక్కడ కోపం వస్తుందో అన్నట్టు పరుగుపరుగున వడ్డిస్తున్నాడు!

మొత్తంమీద అసంతృప్తితోనే ముగించాల్సి వచ్చింది భోజనం. చేతులు తుడుచుకుంటూ మా ఆవిడ దగ్గర నుంచి కెమెరా అందుకోబోతూంటే ప్రక్కనే నిల బడ్డావిడ అడిగింది "ఏ స్టూడియో నాయనా మీది?"

ఆ మాటకు నేను జవాబు చెప్పేంతలోనే పెళ్ళి కూతురి తండ్రిగారు పరుగుపరుగున వచ్చి "అమ్మాయిని బుట్టలో పెట్టి తెస్తున్నారు. వచ్చి ఓ ఫోటో తియ్యండి" అన్నారు జారిపోతున్న పట్టుబట్టలు సరిచేసుకుంటూ.

కెమెరాతో వెంటనే అటు పరుగుపెట్టాను.

ఫోటో తియ్యడమయ్యాక గమనించాను. నా బట్టలు అస్తవ్యస్తంగా వున్నాయి. ఇన్‌షర్ట్ సగం బయటకొచ్చింది. అది సరిచేసుకుందామని మళ్ళీ మా ఆవిడ చేతిలో పెట్టాను కెమెరా. ప్రక్కనే వున్న పెళ్ళికూతురి తండ్రి నా భుజం తట్టి "ఎవర్నాయనా ఆ అమ్మాయి?" అని అడిగారు.

"మా ఆవిడండీ" అన్నాన్నేను.

ఆ మాటకు ఆయన నావైపూ, మా ఆవిడవైపూ అదోలా చూశాడోక్షణం. ఆ చూపులోని భావం ఏమిటో అర్థంకాలేదు నాకు.

ఇంతలో పురోహితుడు కేకవేశాడు "పెల్ల తల్లి దండ్రులు వచ్చి పీటల మీద కూర్చోండి" అని. పెళ్ళి ప్రారంభమయింది. నేను అటూ, ఇటూ పరుగెడుతూ ఫోటోలు తీస్తున్నాను. ఇరవై నిమిషాలలో పెళ్ళి మొత్తం పూర్తిచేసేశాడు పురోహితుడు. తాళి కట్టించాడుగాని 'మాంగల్యం తంతునా..." మంత్రం చదవనే లేదు. నేనింతవరకూ ఎక్కడా ఇంత హడావిడి పురోహితుడ్ని చూడలేదు. అసలతడు చదివినవాటిల్లో పెళ్ళి మంత్రాలే వినపడలేదు నాకు. మా తాతగారి పుణ్యమా అని నాక్కొద్దిగా వేదం తెలుసు.

"కానుకలు చదివించేవాళ్ళు పట్టుకురావచ్చు" గట్టిగా చెప్పాడు పురోహితుడు.

కానుకలు తెచ్చినవాళ్ళంతా వెళ్ళి ఒక్కొక్కళ్ళే ఇవ్వడం ప్రారంభించారు. అయితే అవన్నీ కాగితాలలో అందంగా చుట్టి వుండడంతో పురోహితుడు 'ఫలానా' వారు చదివించిన 'ప్యాకెట్టు' ఒకటి అని అన్ని గిఫ్ట్‌లనూ 'ప్యాకెట్లు' అనే చెప్పడంతో చుట్టూ కూర్చున్నవారికి

# మత్స్య యంత్రం బూటకం!!


ఇళ్ళు కట్టుకొంటున్న ప్రతివాళ్ళూ వాస్తునుఅనుసరించే కట్టుకోనక్కపోవచ్చు. మొదటి నుంచీ వాస్తుశాస్త్రము మీద నమ్మకం (నమ్మినా, నమ్మకపోయినా శాస్త్రము శాస్త్రమే. నిప్పులో తెలిసి చెయ్యి పెట్టినా, తెలీక పెట్టినా కాల్చే గుణం గల నిప్పు తప్పక తన పనిని నిర్వర్తిస్తుంది. అలాగే వాస్తు శాస్త్రం) వుండి, శాస్త్రములో చెప్పిన పద్ధతుల్ని మొదటి నుంచీ అనుసరిస్తూ గృహ నిర్మాణం చేసుకొన్నవాళ్ళు తప్పులు చేయకుండా తమ ఇంటిని జాగ్రత్తగా కట్టుకొన్నవాళ్ళు అవుతారు. కొంత మంది ఇల్లంతా కట్టుకొన్నాక ఒక వాస్తు శాస్త్ర నిపుణుని తీసుకొచ్చి ఎలా వుంది? దోషాలేమైనా వున్నాయా? అని అడుగుతారు. కొన్ని దోషాల్ని నివరించుకోగలుగుతారు. కొన్ని ని మాత్రం నివరించ

లేని దోషాలు వున్నప్పుడు ఆ రోగానికి మందు వుందా! మత్స్య యంత్రము వాస్తు దోషాల్ని నివరించడానికి అన్ని రకాలుగా పనికొస్తుందని వాస్తుశాస్త్ర నిపుణులు అంతా అభిప్రాయపడుతున్నారు. అయితే కొందరు అదంతా వట్టి మోసం - డబ్బు సంపాదించుకోవడానికి అదొక మార్గం అనేవాళ్ళూ వున్నారు. దీన్లోని అసలు విషయాలు కొన్ని తెలుసు కొందాము.

## ముందుగా "యంత్రం" గురించి తెలుసుకొందాం.

'యంత్రం' అంటే 'మంత్రం' సహాయంతో పని చేసేది. ప్రస్తుత యంత్ర యుగంలో కర్మాగారాల్లోని యంత్రాలు వివిధ పద్ధతుల్లో నడుస్తున్నాయి. పూర్వ కాలంలో మంత్ర యుగంలో కొన్ని పనులు మంత్రపూరితంగా నిర్మించబడ్డ యంత్రాల మూలంగా సాధిస్తూండేవాళ్ళు. సాధించగలిగారు కూడా. ఈ యంత్రాలు ఎన్నెన్నో వున్నాయి. ఒక రాగి లేదా బంగారు లేక వెండి రేకులపై ఆయా ఆకృతులు చెక్కి తయారుచేస్తారు.

ప్రతి దేవాలయంలో ఆ దేవుడికి సంబంధించిన యంత్రం ప్రతిష్ఠించబడి దాని మీద ఆ దేవుడి విగ్రహం నిలబెట్ట బడుతుంది. ప్రతిష్ఠ ముహూర్తానికి యంత్ర ప్రతిష్ఠ జరుగుతుంది. అంతకు ముందు మంచి రోజు చూసి ఆయా దేవతలకు




నవ్వొచ్చింది.

"ప్యాకెట్లు తప్ప మరేం చదివింపులు లేవా వధూవరులకు" అని గుంపులోంచి ఎవరో గట్టిగా అరిచారు. ఆ మాట కందరికీ నవ్వొచ్చింది. అక్కణ్ణించి ఆయన 'ప్యాకెట్టు' అని చెప్పిన ప్రతిసారీ ప్రేక్షకులు నవ్వడం ప్రారంభించారు.

ఇంతలో ఆడవాళ్ళు కూర్చున్న వైపు ఓ చిన్నసైజు వాగ్యుద్ధం లాంటిది రేగుతోంది —

రెండు నిమిషాల్లో అది పెద్దదయింది. ఆరాతీస్తే పురోహితులవారి ధర్మపత్నిగారికి ప్రేక్షకుల నవ్వులు కోపం తెప్పించాయని తెలిసింది. "ఆయన ప్యాకెట్టు అనక మరేం అంటారు? ఎందుకంతగా విరగబడి సిగ్గూ, శరం లేకుండా నవ్వుతున్నారు" అంది అందర్నీ ఉద్దేశించి. ఇక రచ్చ అవుతుందేమో, బాగుండదని ఎదురుచెప్పకుండా ఎవరికి వారు నిశ్శబ్దంగా వుండిపోయారు. నాకు మాత్రం బాగా కోపం వచ్చింది. అతి చిన్న విషయానికి ఆవిడ 'సిగ్గూశరం' అంటూ తిట్టడం- అదీ కోపం తెచ్చుకోదగినంత పెద్ద కారణమా అన్నది అర్థం కాలేదు.

పురోహితుడు కూడా అందుకు తక్కువేం తిన లేదు. ఆవిడకన్నా చీప్‌గా వుండడంలో రెండాకులు ఎక్కువే చదివాడు. "ఈ నవ్వుతున్న వాళ్ళంతా మూర్ఖులు. కనీసం వేమన పద్యం చదవడం రాని వెధవలు, నా మంత్రోచ్చారణలో తప్పులు వెదుకుతారు..." అతడు మరొక్కమాట మాట్లాడకుండా ముందుకురికాను నేను.

"వేదం చదవడం వచ్చినవాడివేనా నువ్వు. మంచీ మర్యాదా పాటించడం, నలుగురిలో సభ్యతగా మసులుకోవడం తెలుసా నీకు. అసలు పెళ్ళి చేసే పద్ధతి తెలుసా? జీలకర్రా బెల్లం నెత్తిన పెట్టి మాంగల్యం కట్టించేసి, నోటికొచ్చిన నాలుగు మంత్రాలు చదివేస్తే అయిపోతుందనుకున్నావా? సప్తపది, దంపతీ తాంబూలం లాంటివి చేయించడం తెలీదా! కనీసం మాంగల్యం తంతునా... మంత్రం కూడా రాదా నీకు ..." నా ధాటికి అంతా నిశ్శబ్దమయిపోయింది. ముందుగా తేరుకున్నది పెళ్ళికూమార్తె తండ్రి. నేను పురోహితుణ్ణి ఎదిరించడం ఆయనకు నచ్చలేదు. నా మాటలు పూర్తయ్యేలోపే అన్నాడాయన "ఆపనయ్యా ఆపు, ఏమిటి నీ దబాయింపు! ఫోటోలు తీసుకునేవాడివి నీ పనేదో నువ్వు చేసుకుపోక ఏమిటీ గోలంతా?" అన్నాడు.

ఆయన నా పట్ల అమర్యాదగా మాట్లాడుతున్నా ఏమీ అనిపించలేదుగానీ, పురోహితుడు చేస్తున్నది తప్పని తెలిసి అతణ్ణి వెనకేసుకురావడం బాధనిపించింది. అయితే అప్పుడు నాకు పెళ్ళికూతురి తరఫు వాళ్ళ నుంచి ఎదురయిన అమర్యాదకు కారణం తెలిసింది.

ప్రక్కనే వున్న బావమరిది అందుకున్నాడు "సిరి చిన చోటికల్లా ఇలాగే భార్యాబిడ్డలతో దిగి తిని కూర్చో లేక గొడవ చెయ్యడమేనా నీ పని?"

ఇక తట్టుకోవడం నా వల్ల కాలేదు. "ఏమిటి పెదనాన్నా మీ వియ్యంకుడూ, ఆయన కొడుకూ మాట్లాడే మాటలు" అన్నాను, పెళ్లి వేదిక వైపు కాస్త ఆవతలగా కూర్చున్న మా పెదనాన్నగారితో.

అప్పటికే ఆయన లేచి వచ్చి నన్నుల్ని సమీపించి చెప్పారు "అదేమిటండీ అలా అంటారు! వాడు మా తమ్ముడి కొడుకు. వాడికి ఫోటోలు తియ్యడం సరదా. అందుకే తియ్యమన్నాం. కాకపోతే వాడు రావడం ఆలస్యమై ఇందాకే రావడంతో మీకు పరిచయం చేసేంత సమయం చిక్కలేదు. వాడు బ్యాంక్ ఆఫీసర్! మీ నోటికొచ్చినట్టు మాట్లాడ్డం బాగోలేదు."

దెబ్బతిన్నట్టు తల దించుకున్నారు మామగారు. ప్రక్కనే వుండి నోరు తెరుచుకు చూస్తున్న బావమరిది పరుగున వెళ్ళి ఓ కుర్చీ తెచ్చి వేస్తూ, "అరే మరిందాకట్నుంచి చెప్పరేం బావగారూ. కూర్చోండి" అంటూ కొత్త మర్యాదలు చేస్తూ "అక్కయ్యగారు భోజనం చేశారా?" అనడిగాడు.

"ఆ చేశారు" అన్నాన్నేను.

"ఏది ఏమైనా సమయానికి అడ్డుపడి పురోహితుణ్ణి బాగా దులిపేశారండీ, లేకపోతే వెధవలంటాడా మనందరిని" అన్నాడు పురోహితుణ్ణి ఉరిమురిమి చూస్తూ.

"ఆ సమయంలో నువ్వూ ఇక్కడే వున్నావుగా అడ్డం పడలేకపోయావేం?" నా ప్రశ్న మాటిగా తగిలింది అతడికి.

అయితే అతడి నుంచి జవాబు మాత్రం రాలేదు. ఎందుచేతనంటారు? ఎందుకేమిటండీ మీకు మాత్రం తెలీదూ? అదంతే!

సంబంధించిన యంత్రాన్ని తయారు చేసి ఆ యంత్రానికి సశాస్త్రీయంగా సంస్కారాలు చేసి ఆ దేవత మూల మంత్రాన్ని నిష్ఠగా లక్షల కొద్దీ జపం చేసి ఆ అనుష్ఠానాన్ని ఆ యంత్రానికి ధారపోస్తారు. ఆ యంత్రానికి జపం చేసి ధారపోసిన వ్యక్తుల తపో శక్తి మీద ఆయా దేవాలయాల శక్తి (ఆకర్షణ) ఆధారపడి వుంటుంది. యంత్రం అంటే కాగితం మీద గీస్తే సరిపోదు. రాగి రేకు మీద ఆ ఆకృతి చెక్కినా సరిపోదు. దానికి ఋషులు చెప్పిన విధంగా సంస్కారాలు చేసి లక్షల కొద్దీ జపం చేశాక మాత్రమే ఆ యంత్రానికి శక్తి వస్తుంది. అందువల్ల ప్రతివాళ్ళూ ఇచ్చే యంత్రానికి శక్తి వుండకపోవచ్చు. అయితే, అలాంటి యంత్రాలను ఆధారంగా చేసుకొని చాలా మంది యంత్రాల వల్ల ఉపయోగం లేదని అంటే ఉపయోగం ఏముంటుంది? ఆ యంత్రానికి చేసిన అనుష్ఠానం మీద, ఆ అనుష్ఠానం చేసిన వ్యక్తి మంత్రబలం మీద వ్యవహారం అంతా ఆధారపడి వుంటుంది. అందుకనే ఆయా దేవాలయాల ఆకర్షణ శక్తిలో తేడాలు అందరూ గమనించవచ్చు. అదే విధంగా మత్స్య యంత్రము.

బంగారం, వెండి, రాగి - ఇవి విద్యుత్తును తమ గుండా ప్రవహింపచేయడానికి చాలా అనువైనవి. మంచి విద్యుద్వాహకాలు ఇవి. విద్యుత్తు అంటే ఒక శక్తి. యంత్రాలకు ఈ లోహాన్ని మన పూర్వీకులు వాడడంలోని రహస్యం ఇదే.

యంత్రము 5 అంగుళముల పొడవు, 5 అంగుళముల వెడల్పు గల రేకు మీద చెక్కించాలి. ఆ తరువాత యంత్రమునకు శిల్పి హతశస్త్ర ఘాతాన్ని తదవాది వివిధ దోష నివృత్తికిగాను పంచామృత స్నానాదికములు చేసి ప్రాణ ప్రతిష్ఠ చేసి మూల యంత్రముకు జపము చేయాలి. ఆ యంత్రమునకు ప్రతిష్ఠ చేసేవరకు యథా శాస్త్రముగా షోడశోపచార పూజలు చేసి చివరకు ఆ జప ఫలాన్ని ఆ యంత్రానికి ధారపోయాలి. మరల మంచి ముహూర్తము చూసి ఆ యంత్రాన్ని గృహంలో ఈశాన్యమందు గోడలో స్థాపించాలి. దీని స్థాపన వల్ల వాస్తు దోషము వల్ల ఏర్పడే దుష్ఫలితాలు ఆ గృహ యజమానికి, దాన్లో నివసించేవారికీ తగలకుండా ఇది కాపాడగలుగుతుంది. ఇది అనుభవ పూర్వకంగా కూడా చూసి వ్రాస్తున్న సత్యం.

ఏ యంత్రంలోనైనా కావాల్సింది దానికి జరిగిన జప బలం. ఇది బ్యాటరీ ఛార్జింగ్ లాంటిది. ఛార్జి చేసిన బ్యాటరీ నుంచి ఏ విధంగా మనం విద్యుత్తును గ్రహించగలుగుతామో అదే విధంగా "యంత్రం" నుంచి. ఏ "యంత్రం"నైనా ప్రతివాళ్ళూ చదవలేరు. అదే విధంగా ఈ "యంత్రం" కూడా.

—పొదిల శ్రీరామమూర్తి M/W క్వార్టర్స్, వరంగల్ - 7.